తాంబూలం

శ్రీ ఆకెళ్ళ
సూర్యనారాయణమూర్తి

"తాంబూలం సమర్పయామి" అంటూ భగవదుపచారాలు చేసే అర్చక స్వామి అర్చనా విధుల్లో—

"రమణీ ప్రియదూతకా తెచ్చి యిచ్చు కప్పుర విడెము" త్యాదకాలుంటే గానీ ఊరక కృతులు రచించ శక్యంకాదని తిరస్కరించిన మహాకవుల మాటల్లో—

"విడెము సేయ వె నను విదవాడకవె" అంటూ భక్త్యావేశంలో ఆలపించే సంగీత సార్వభౌముల గీతాల్లో—

"తాంబూలం మిచ్చుమమ్మా! బొట్టు పెట్టి" అంటూ ఇంటికొచ్చిన సంక్రాంతి వారిరించే ఇల్లాలి వల్లని ఆప్యాయతాపూర్వక పైత మాటల్లో—

"తాంబూలం పుచ్చుకొందము
తరుణీ! మాకిచ్చి తమ్ముకు" అంటూ సరిసాటులు ఆడుకునేవేళ బొమ్మల పెళ్ళిళ్ళలో జరిబరి సలుకుల్లో—

"వెట్టు బట్టిన సంగి
రాతిబుట్టి నరంగి
తీగుబోలిన తమ్ము
పాంచోలను తమ్ము" అంటూ జానపద ప్రజానీకం ముచ్చటగా పాడుకునే పాడుపు కథల్లో—

"మదర్పిత వంశ తాంబూలాదుల ఎత్రిగ్రహించి" అంటూ బంధు మిత్రులు సుర్యాదగా తమ యింటికి శుభకార్యాల నిమిత్తం పిలిచే సమ్మేళన పిలుపుల్లో—

"తాంబూలం..... స్వర్గే పీతే దుర్లభం" అన్న మహర్షి సత్తముల ప్రబోధాల్లో—

"తమలపాకు నేయని నోరును.... హీనము" అంటూ జాతిని నైతికంగా సముద్ధరించ యత్నించే నీతిబోధకుల నీతుల్లో—

"కావున..... పురాణోక్త ప్రకారం జనం జెప్పుమని కప్పూర తాంబూలంబు వెట్టినన్" అంటూ కావ్యారంభం కావించే మహాకవుల కావ్యోపక్రమణికల్లో—

"తమలపాకు సున్నమూ వడుగువాళ్ళ కందమూ" అంటూ హాస్యరూపగా ప్రజల్ని ఉత్తేజపరచే సినిమాపాటల్లో—

ఎక్కడ చూచినా, ఆడుగుడుగునా తాంబూలానికి భారతీయ జీవన విధానానికీగల అవినాభావ సంబంధం గోచరిస్తుంది. తాంబూలానికి పైందవులకి ఏదో అవ్యాజమైన సంబంధమే ఉంది. పైందవుల్లో రాసిన్యపుష్పంలాంటి జీవనానికి తెలుగుజాతి పరాకోటి ముట్టింది. తాంబూలానికి ప్రథమ తాంబూలం తెలుగువారిదే.

తాంబూలం పేరు చెప్పగానే "ఆ! తాంబూలాలు పుచ్చుకున్నారా? అంటూ శుభమైంది ఆదరపడడం ఆంధ్ర జనతకే చెల్లింది. తెలుగు ఎంస్కృతికి మౌతికమైన పునాదుల్లో తాంబూలం ఒకటి అంటూరు చాలమంది పెద్దలు. తెలుగు దేశీయులకూ, వారి సోదరులయిన తమిళులకూ తెల్లారి లేస్తే తాంబూలం లేకుండా గడవడం అత్యుక్తికాదు.

ఈ మధ్య "మీపిల్లు స్వప్రభావశక్తితో రోజెల్లా పుంచుకోండి" అన్నట్టూ పేష్టు సాహిత్య పటనాపరాయణులైన కొందరు, ఆ ప్రకటనల్లో పైస్పష్టీకరించుకొని తాంబూల చర్వణంతో నోరు పాడవుతుందని తమ దివ్య చిత్రానికి తోడినట్లు సెలవిస్తున్నారు. తాంబూలమంటే చాలామంది యేసగించుకో దానికి కొన్ని కారణాలున్నాయి.

[1] అతిగా తాంబూలాన్ని ప్రేమించే వాళ్ళు తీరుతెన్నులు. పాగకు నిలువ చేసుకున్న బుగ్గలూ, గారపట్టిన ఎళ్ళు మాట్లాడే టప్పుడు నోటిలోని నిలువచేసిన ఉమ్మి బయటకు పోకుండా చేసే స్వర్గప్రయత్నాలూ.

[2] తాంబూల సామాగ్రి పొరకనప్పుడు వాళ్ళు పడే తత్తిబత్తి, అందు నిమిత్తం పడే శ్రమ, దీనత, యాచనా.

[3] పాడుకలో పాడువు — అంటే పలుమార్లు సగం ఆకూ — వక్కా నమిలే వాళ్ళు అవస్థా, బొడ్డులోనో, సిగలోనో, తలపాగలోనో నిక్షేపంగా భద్రపరచుకొని చెమటకు వూరి వాడి వత్తయిన ఆకులు వేసికోవటం వంటివి ఎంతటి సమాశీలికైనా అసహ్యం కలిగించక మానవు.

కొందరు ఎళ్ళచుట్టా తాంబూలం మేసి కొండామని అనుకుంటారు, తీరా వేసుకునే దాకానే ముచ్చట. వాళ్ళకి ఒళ్ళు తిప్పటం, కడుపులో మంటా, దగ్గులూ ఎక్కిళ్ళు

(మిగతా 6 వ పేజీలో)

పశుగల్లా మూగుదా' చిత్రకారుడు : శ్రీ ఎన్. ఎస్. శర్మ

సంక్రాంతి శుభాకాంక్షలతో

విజయవంతముగా ప్రదర్శింపబడుచున్న చిత్రములు

సుహృద్రామకృష్ణ వారి
శృంగారమహత్మ్యం
డైరెక్షన్: యోగానంద్

కరుణాకరవారి
బొమ్మలపెళ్ళి
డైరెక్షన్: R.M. కృష్ణస్వామి

సారథీవారి
పెద్దరికాలు
డైరెక్షన్: చాణక్య

బి.ఎ. యస్. వారి
రాక్షస రత్నప్రభ
డైరెక్షన్ బి.ఎ. సుబ్బారావు

బి.ఎ.యస్. వారి,
మైరావణ
డైరెక్షన్: బి.ఎ. సుబ్బారావు

సారథీవారి,
మాయాలోకం.
జంపన & వందేవారి
మనరికం.
జానవర హిందీ కలర్ అమరీష్ పురీ

చిత్రాలయ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్.
గాంధీనగరము - విజయవాడ-3

సంక్రాంతి శుభాకాంక్షలతో

STUDIO ERANNA

వస్తోంది!

ప్రగతి పిక్చర్స్ చిత్రం.....

విధివిలాసం

దర్శకత్వం: చాణక్య.. నిర్మాత: సి.వి.ఆర్. ప్రసాద్
సంగీతం: మాష్టరి వేణు

డిస్ట్రిబ్యూటర్స్
ఆంధ్ర: సీడెడ్
విజయ కంబైన్స్
వైజాగ్:
మరిడేశ్వరరావు
ఆండ్ కంపెనీ

స్టుడియో: శ్రీసారథి హైదరాబాద్...

సంక్రాంతి
శుభాకాంక్షలతో

భాస్కరీ పిక్చర్స్
బందిపోటు భీమన్న

నిర్మాత
దాసేపల్లి బ్రహ్మయ్య
దర్శకత్వం
ఎం. మల్లికార్జునరావు

ఆంధ్ర: విజయ పిక్చర్స్
సీడెడ్: నవభారత్ ఫిల్మ్స్
వైజాగ్: దివ్యదిల్లా కంబైన్స్
నార్త్ ఇండియా: రాసుకపూర్
మైసూరు: సుధాచిత్రా

STUDIO Roopala

మాహృదయపూర్వక శుభాకాంక్షలతో

శ్రీకృష్ణా పెయింట్స్ & హార్డ్‌వేర్ స్టోర్స్
పాతఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్స్, గుంటూరు-3.
Distributors for:-
1. ఎడిసన్స్ స్టాండర్డ్ పెయింట్స్. 2. వ్యాలస్ శానిటరీవేర్
3. రాంకో సిమెంటురేకులు-పైపులు. 4. పాల్మ్యాం (సిమెంటు)
Mg. Partner: S. శ్రీనివాసరావు.

మా కాతాదారులకు, శ్రేయోభిలాషులకు
మా సంక్రాంతి శుభాకాంక్షలు

Elura ACCESSORIES



సోల్ సప్లయంట్స్:
M. బాలసుబ్రహ్మణ్యం
రామగోపాల్ స్ట్రీట్... విజయవాడ-1
NAVIN

పింటర్లకు మంచి అవకాశం



హెచ్. ఎం. పి. రోటరీ ప్రింటింగ్ మెషీనులు లెటర్‌ప్రెస్ నుంచి ఆఫ్‌సెట్ ప్రింటింగు మెషీనులు రెడీస్టాకు నుంచి దొరకును. వాయిదాల పద్ధతి నిబంధనలు కూడ ఏర్పాటు చేయడమగును.
హిందుస్తాన్ మెషీన్ ట్రాక్
286 లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
నోటు: ఇపుడు 1000 పైన మెషీనులు పనిచేస్తున్నవి.

తాంబూలం

(5 వ పేజీ తరువాయి)

ఒకదాని వెంట ఒకటి వస్తేస్తాయి. ఇదొగోల. అక్కడితో పాపం వాళ్ళకి తాంబూలం అంటే అదో విధమయిన జంకు ఆరంభం అవుతుంది. అసలలాంటి వాళ్ళు తాంబూలం వేసుకోగానే చల్లని నీళ్ళగ్లాసెడు తాగుతేతాంబూలసేవనం ఎంతో ఉల్లాసకరంగా వుంటుంది. అంతే, ముందు చెప్పిన లక్షణాలేవీ కనుచూపుమేరలో కనబడడానికైనా సాహసించవు. ఇది అనుభవైక వేద్యం అయిన అంశం.

కొందరికి భోజనాలు లేక అల్పాహారాలు కాగానే తాంబూలం ఉండితీరాలి. కొందరు అడపాతడపా ముచ్చటగా వేసుకోవడంకద్దు. వాళ్ళు కిళ్ళీకొట్టుకు పరుగెత్తుకుపోయి బీడాలు నట్లో వేసుకు "ఇంతేలే పోయిరా! తాంబూలం పోయి. ఇలలో దీనికి సాటిలేదోయిరా!" అనివరిపెట్టుకుంటారు. మాంసాహారులు కొందరు వారానికి ఒకటి రెండుపర్యాయాలు కనబడుతూనికి మందుగా తాంబూలం సేవించటం పరిపాటి.

ఏదో ఏడాది కోసారి శుభకార్యాల్లో, పండగల్లో ఆహారకోసం— బలవంతన తాంబూలాలు సేవించే వారికి తాంబూల చర్వణంలో "హాయి" తెలియదు. కాని మితంగా రుచితెలిసి సేవించే అనుభవరసికులకది అనుభవైకవేద్యం. అందుకే ఆ అనుభవరసికులు "తనులజుమేనేయుని నోరును...పిదరు" అంటూటాలం విటవాటాలం చరకసంహిత సూత్రస్థానంలో తాంబూల ప్రాశస్త్యం ఈ విధంగా వివరించబడింది.

"కక్కోలస్య ఫలం పత్రం తాంబూలస్య శుభిత్తథా
తథా కర్పూర నిర్యాసః సూక్ష్మైలా చ తథా
తాయా: ఫలానిచ"

ఎక్కడైతే నిర్మలత్వమును, సువాసనను నుంతికురుని కోరునో వాడుతాడుకాయ, జక్కోల, లవుట్లు, పోకలు, లవంగాలు, చలువమిరియాలు, ఏలకులు, కర్పూరము ఇత్యాదికాలతోతాంబూల సేవనంచేయాలి.

తాంబూలం కటుతిక్త కషాయమధురం
క్షారం కషాయాన్వితం
వాతఘ్నం శ్లేష్మనాశనం కఫహరం
కాసాగ్ని సందీపనం
స్త్రీ సంభోగ భూషణం రుచికరం
శోకస్యవిచ్ఛేదనం
తాంబూల వ్యసనీతి క్రయోజక
గుణా: స్వర్గేపిచ దుర్లభా:

తాంబూలంకారం, చేదూ, వేడి, ఉప్పూ వగరు వీటితో కలసి వుంటుంది. వాతరోగాన్ని పోగొడుతుంది. పళ్ళల్లో క్రిములు నశింపజేస్తుంది. కఫాన్ని హరిస్తుంది. స్త్రీల సంభోగములకు భూషణం అంటేది. [స్త్రీలతో భోగించేటప్పుడు భూషణం అంటేది] రుచికరమైనది. శోకానికి విరుగుడు. తాంబూల ప్రియులారా! ఈ పదమూడు గుణాలు స్వర్గంలోనైన దుర్లభం.

వేదాలలోకూడా తాంబూల ప్రస్తావనం అనేక తావుల్లో కనబడుతుంది.

శ్వేతకేతువుని తాంబూలప్రియుడైన ఉద్దాలకుడు "ఓరిమితో వాళ్ళాగ్గా తాంబూల చర్వణాన్ని ఒక కళగా ఆరాధించేవాళ్ళకి అందులోని రుచి అవగతమౌతుంది. కేవలం రుచి మాత్రమే కాదు. తాంబూలంతోపాటు జబ్బులకుమందు. అకలిని పుట్టిస్తుంది. చురుకుదనాన్ని కలిగిస్తుంది. అలంకారంగా నవి శోభిస్తుంది. నోటికి మనోజ్ఞమైనదర్శనీయతనుమనకూరుస్తుంది. ఇన్నింటి గుణాలు స్వర్గంలోనైనా దుర్లభాలు" అని మనోహారిణి అంటాడు.

"నిర్మలం నేత్ర రోగఘ్నం
కాసకాశార్శోవినాశనం అరుచిన్
ఖుంఠరోగా వినశ్యంతి
సర్వక్రిమి నాశనమ్"

తాంబూలం నోటిని నిర్మలంగా ఉంచుతుంది. నయన రోగాలను నివారిస్తుంది. నోటి రోగాలను నశింప జేస్తుంది. దుష్ట క్రిములను పారద్రోలుతుంది.

పెళ్ళికానిపిల్లలు తాంబూలం వేసుకోవడానికి తల్లి తండ్రులు సాధారణంగా అనుమతించరు. కారణం ఏమిటంటే పై శ్లోకం రెండవ పాదంచూడండి. బుద్ధి వివిధ వికారాలవైపుకి పరుగుతీస్తుంది. మనఃకేంద్రీకరణ శక్తి నశిస్తుంది. అంతేగాక తాంబూలం అష్టభోగాలలో ఒకటాయె. అంటువా బ్రహ్మచర్యాశ్రమంలో వున్నవాళ్ళు భోగవిదూరులై ఉండాలి. కనుకనే తాంబూలం పిల్లలకు త్యాజ్యం అయ్యింది. పెద్దలకు మితంగావుంటే హితం అవుతుంది అన్నారు.

అసలు తాంబూలాలారాధకులకు చాలామందికి అంతరాలు పడ్డాలు క్రమంగా అవగాలు తెలియనపడం అసత్యంకాదు. కిళ్ళీ కొట్లల్లో కొనుక్కునే బీడాలకంటే మనకు నచ్చిన చిలకలాంటివి సేవించటంమేలు. నిద్రలేచిన తమలపాకులు నుంచివికావు.

తమలపాకులు జ్ఞాపకాలు. తెల్లనివీ నల్లనివీ. నల్లాకుల్లో బాగుగా మనకమ్మేదాకుల్లా వుంటాయి. మన తమిళ సోదరులతో చాలామందికి తమలపాకులంటే ప్రాణం తెల్లాకుల్లో బాగుగా ఉండేవి ఉన్నాయి. నెల్లూరుజిల్లా కోట—ప్రాంతంలో తెల్లాకుల ఎక్కువ. వీటిని "అంతికపట్ట" అంటారు. ఇవి ఆంధ్రదేశంలో అంతర్జాతీయ మార్కెటుకి చెందినవి. అంగరాకపట్టు, తమిళ కూడా ఆంధ్రదేశంలో తమలపాకులకు ప్రసిద్ధి. ఇంగాళా ఆకులు గుండ్రంగా వుంటాయి. జర్దా కిళ్ళల్లో వీటిని వుపయోగిస్తారు.

"కాసుగాకు కన్నూరాకు దొరలు తిలో దొండాకట" అనులపాకు. వక్కలు నున్నంగా ఇల్లాగే పలుజాతకాలు.

గొంటువక్కలు, నూరవక్కలు, పచ్చి వక్కలు, ఉప్పువక్కలు. దేశవరం మొదలయినచోట్ల మేలిరకం పోకలు లభిస్తాయి.

సున్నంలో రెండురకాలు. [1] నూల సున్నం, [2] రాతిసున్నం. ఒక్కోరకం ఆకవక్కా ఒక్కోరుచి.

కమ్మరాకులు బాగాకారం, వికారం కలిగిస్తాయి. చూరవక్క తలతిప్పుతుంది, కొందరికి పిళ్ళుపట్టిస్తుంది. "లోకోభిన్నరుచి" అనికదా.

రాళ్ళున్న సున్నం, చూరవక్కలు, సుదస్సు ఆకులు ఈ మూడు కలిసి సైకిలుటు తప్పదని చెప్తారు.

తేలికపాటి ఆయిన ఆకులు శుభ్రంచేసి మొత్తళ్ళు, కొనలూ, ఈనెలూతీసి, మొదట ఒక ఆకునోట్లోనుంచుకుని, ఆ పైన వక్క నమలాలట. వక్కవగిరుగనుక గొంతుపట్టకోవచ్చు. ఆకు ముందుగానే వేసుకుంటే వెనుకటి బాగా పనిచేస్తుందని పెద్దలు ఈ అనుక్రమణిక చెప్పారు.

సాధారణంగా పెద్దవక్కకు, అగ్గిదాకులు, ఆనపలిద్ద ప్రమాణం గలసున్నం, అందులో సగంప్రమాణం గల పచ్చకర్పూరం, మూడు లేక నాలుగుతక్కోలాలు, మూడులేక నాలుగు లవంగాలు, రెండులవంగాల ప్రమాణం గల జాజికాయముక్క, అవంగమంత కుంజాపావువ్వు, ఆ పిద వేసుకునేవారి స్తోమతనుబట్టి కుంకుమపువ్వు కస్తూరీ—ఇత్యాదులు.

తాంబూల చర్వణంలో గమనార్హాలైన అంశాలుమూడు. [1] వక్కల్లో పుచ్చు చచ్చులు లేకుండా చూసుకోవాలి. [2] ఆకుల విషయంలో అజాగ్రత్తగా ఉంటే వ్యాధులువచ్చే అవకాశం ఎక్కువ. [3] సున్నం తెచ్చిన ఆకుపాలవెయ్యాలేకాని వాడరాదు. సున్నంతెచ్చిన ఆకుతింటే ఆయుక్షీణం.

సున్నంలో రాళ్ళుంటే మూత్రాశయరోగం కలుగుతుంది. సున్నం ఆకుల్లో వుంచుకోవాలి గానీ మంచంపట్టులపైన, గోడలపైన, కిటికీ బందులపైన ఉంచడం ఆరోగ్యవిధికాదు. సున్నం ఏదేనీ కాయేదునూనె క్రొత్తది తెచ్చుకోవాలి. నానా తుక్కు కలవకుండా జాగ్రత్తగా వెడల్పాటిమూతి వున్న సీసాలో భద్రపరచాలి.

సున్నం తాంబూలంలో అనివార్యమైన వస్తువు. కవిరి సున్నానికి జతయితే తాంబూలం బాగా వండుతుంది. వక్కవిడిగా మంచిది కాదు. వక్క ఎక్కువైతే వీర్యనష్టం కలుగుతుంది. ఆకులెక్కువైతే మగతం వస్తుంది. సున్నం ఎక్కువయితే నోరు పొక్కుతుంది. ఆకులు కామోద్దీపకాలు. అందుకే తల్లి కూడా రుచికియిచ్చే తాంబూలంలో ఎక్కువసున్నం ప్రేయసి ఇచ్చే తాంబూలంలో ఎక్కువ ఆకులు, శత్రువు ఇచ్చే తాంబూలంలో ఎక్కువ వక్కలూ వేస్తారని పెద్దలంటారు.

తాంబూలం అందరికీ బాగా వండదు. నోటిసబట్టి శరీరతత్వాన్నిబట్టి ఉంటుంది వండడం అన్నది. వాళ్ళు తాంబూలంలో దిమ్మ పుల్ల చిమ్మట్ల వాడితీరాలి. తాంబూలంలో ప్రాతఃకాలానవేక్షా, మధ్యాహ్నం సున్నం, రాత్రివేళ ఆకులు అదికంగావాడాలి. భుజించక పూర్వంవేయకూడదు. భోజనంచేశాక అయిదగా, రాత్రివేళ మాత్రమే ఆకులు వేసుకోవాలి. రోగులు తాంబూలం వేసుకోకూడని చరకం. భోజనంకానీ, పలాహారంకానీ చేసి గంటదాకా తాంబూలం వేసుకోరాదు అది విపరీతాన్యం అవుతుంది.

తాంబూలం మొదట వనువలగా వచ్చిన రసం విషప్రాయం అయినది. రెండవసారి వచ్చిన రసంవిరసకారకం. కాబట్టి రెండవసారిన్ని వచ్చిన రసం ఉమ్మివేయడం మంచిది. మూడవ పారనచ్చిన రసం అమృతతుల్యం. గ్రామ్య

(మిగతా 7 వ పేజీలో)



మా నేల్సు బ్రాంచీలు
1. కొత్తగుళ్ళ నద్ద, విజయవాడ—1.
2. 9/73 సుబ్బారోడ్డు, అనంతపురం
3. ఎమ్మెల్యేరోడ్డు, బెంగుళూరు—2.
4. 141 గో. తేరువీధి, తిరుపతి.
5. 255 చిన్నబజారు, నెల్లూరు.
6. టాగూర్‌రోడ్డు, మచిలీపట్నం.

RICOH
"రికో" మెలరకం గడియారం
సాటిలేని విలువకలది
నమ్ముటకు వీలులేని ధర!

మెయిజ్ ప్రోడక్ట్స్ మీసేవ కోసం!

Bensons-2287 C-R Tel. 1

జీవితంలో ప్రతి క్షణం మధుర మధురం!
మెయిజ్ స్టార్చ్ మన నిత్య జీవనంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తోంది. దీనివలన మనకు ఎన్నెన్నో వెంట్లు, వాకోలెట్లు, టాఫీలు మొదలైన వివిధ రకాల మిఠాయిలు మరియు లేకరీ పదార్థములను తయారుచేయుటకు పలయు డెక్స్ట్రిన్ మరియు లిక్విడ్ గ్లూకోస్ లభిస్తున్నాయి.
మెయిజ్ ప్రోడక్ట్స్ అతోర పదార్థములు, ఫార్మస్యూటికల్ మరియు ఇతర పరిశ్రమలకు కావలసిన ప్రత్యేక రకపు స్టార్చ్‌లు ఎంతైనా మేలు సమకూరుస్తున్నవి. కాగితం, అల్యూమినియం, బ్యాటరీ మరియు తదితర పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన పద్ధతిలో స్టార్చ్‌ను తయారుచేస్తోంది. మనము రోజువారీ వాడునట్టి అధిక ప్రయోజనకరమైన అనేక పదార్థములు, వాటి తయారీ నిమిత్తం మెయిజ్ స్టార్చ్‌పైన ఆధారపడి ఉన్నాయి.

ఉత్పత్తిదారులు: మెయిజ్ ప్రోడక్ట్స్,
తయారీ మిల్స్ లిమిటెడ్ వారి డివిజన్, కలివార అహమదాబాదు-2.
సెల్లింగ్ ఏజెంట్స్:
పి. డాక్టర్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, 11, బ్రూస్ స్ట్రీట్, బొంబాయి.



ఎండిన పొలాలను సీటిత
జవాహర్ స్టాండర్డ్ డీజిల్ ఇంజన్ అండ్ పంపింగ్‌సెట్టు మీదావైపై నెలకొల్పి మీ పొలాలను నిండు సీటిలో నానబెట్టండి.
★ చాలదాగుగా పనిచేయును ★ సడ సింపుట సులభం ★ 5 మరియు 6.5 హెచ్.పి.లో దొరకును ★ నిర్వహణ ఖర్చులు తక్కువ ★ తగా ని అప్పుగా ప్రత్యేముచే ఆస్వాదించ బడినది.
తయారు చేయు వారు:
జవాహర్ ఎంజినీర్స్ ప్రైవేటు లిమిటెడ్
శ్రీరాంపూర్ (డిస్ట్రిక్ట్: అహమద్‌నగర్)
మహారాష్ట్ర స్టేటు. (ఇండియా)
JHR/89/11 TL

నల్లులు! నల్లులు! వేడినీళ్ళు పోసినా, ఎండకువేసినా, వెల్లవేయించినా నల్లులు మాత్రం చావడంలేదు. టిక్-20 వాటిని నిర్మూలిస్తుంది

నల్లులకు ప్రత్యేక నల్లిమందేకావాలి. అదే టిక్-20. టిక్-20 నల్లులను త్వరగా, తిరుగులేకుండా నిర్మూలిస్తుంది. అది ఎంతో పోడిమిగలది. ఇప్పుడు ఉపయోగపడ్డమైన, తుగలను, దోమలనుచంపే స్ప్రేలకయ్యే ఖర్చులో సగము లేక ఇంకా తక్కువే అవుతుంది

టిక్-20
టిక్-20 చల్లండి — నల్లులన్ని చంపండి!
ASPITE-5A

ముగ్గురు రాజులు

ఆంధ్రసాహిత్య ప్రపంచంలో భక్తి భావమయే సమస్తమైన అక్షరసామ్రాజ్యాన్ని ప్రతిష్ఠించి శాశ్వతంగా నిరపాయ సమ్రాట్టులు ముగ్గురు— పోతరాజు, త్యాగరాజు, గోపరాజు.

తాళపత్రాలలో ఎందరో రాజులూ, ఎన్నో సామ్రాజ్యాలూ రాలిపోయిన మాట నిజమే. పరంపరాపరులు మాలుగుర్చి కుని పోయేవి ఒక్కరైనా, వాళ్ళ పేరూ పేరూ మాత్రమే మాసిపోయాయి. కాని కాలాగ్రగణ్యులు నిలిచిపోతే రససామ్రాజ్యాన్ని నెలకొల్పిన రాజులు మాత్రం రసాగ్రగల మీద వ్యాపించేస్తూ జాతి బసుల హృదయాంతరాలలో మెదులుతూ తంటారు. స్వప్నలోక కథానాయికలతో, వ్యామోహపూరితంగా రంగులతో కళాత్మకులు శోభింపచేసిన శిల్పం ముందు కాలాన్నాడా మన్మథమన్మథ మైన భావంగలిగా ఎదురుల మీదుగు కుని అంచెంచు కుంటుంది.

అలాగంటే అక్షరసామ్రాజ్యం నిర్మించిన బమ్మెరపోతనాది కవిత భక్తిరసానికి తరగనివెన్నది. సొమ్ములు కొన్ని పుచ్చుకుని బాలరసాంసాల సమర్పణపై కోసుల కావ్య కన్యను మనుజేశ్వరాధములకు అంపిచేయకుండా సమస్త శ్రీహరికి నివేదించిన కవిధీరుడు పోతన. నీటి బుడగం వంటి మేతన్మైభవాలకు ఆశపడక నేదరి కాన్న కోరి పరించి పాలకుడై జీవన క్షేత్రంలో బంగరు పంటలు పండించిన భక్తాగ్రేసరుడు పోతరాజు. రాజులను మెప్పించి తాత్కాలిక వైభవాలను సంపాదించుకోవాలనే కవిత్వాన్ని వినియోగించదలచలేదు. ఈశ్వరప్రసాదమైన తన జన్మను పావనంచేసుకోవాలనీ, పునర్జన్మ కుండా చూసుకోవాలనీ సహజసిద్ధమైన తపనతో నిరంతరసాధనగా మలచుకొని పరిపక్వం చేసిన కవితాతపస్వి ఆయన. ఆ సమస్త రక్షణార్థమే భాగవత రచనకు ఉద్యమించాడు.

"పాలనాను స్తుతియేయు కావ్యమా
సువర్ణాంభోజ హంసపాళి
మరుచి భ్రాజితమైన మానస సరస్
సూర్యోన్ హేలుంగొందు, శ్రీ
పాలనమును స్తుతియేయు కావ్యమా విచిత్రా
ర్థస్వీలంబయ్యు, శ్రీ
కరమై యొప్పుదయోగ్య దుర్మతులనిన
ట్కా కోలగా కృతిన్"

అనే ప్రస్తుతమైన విశ్వాసంతో తన కవిత తెలుగువారికి మానవ సహోదరం నేర్పాలని ఆశించుకున్నాడు. శుష్కపాండిత్య ప్రకటనల తోనూ విచిత్రశైలీబంధాలతోనూ తనివి వెందలేదు. అహంకార మమకార రహితంగా పరశుమందిరంగా తన కవితాత్మని ఒక నేలువుగా చేసి ఎంతోమోహనుని ప్రతిభలా రాలకు అందించాడు. ఆత్మ కిక్రోధణ ఊదిన ఊర్పు అయిన హృదయవేణువులో మందార మకరంద మధురిమలు చిందించి చిందించి. తామసేవం పలుకుతున్న ఉపకరణమనీ, తనను పలికించే మహితశక్తి వేరొకటున్నదనీ గుర్తించుకున్నాడు. ఆ పవిత్రమైన విషయభావంతో ఒకలిగొన్న శిష్ట అమ్మను అన్నంపెట్టి మన్నింత తనువులో మహత్త్వ కవిత్వసుతుత్వ సంపదలను అర్థించాడు.

"నినుచింతించుచు పాడుచుంటొగడు
చున్, నీదివ్యపాత్రముల్
వినుచుం జాతరంగాన లోకులిలా
వ్వేషంబులం జాటరే
ఘనదుర్మన్మ పరిరపలాపాణ దక్షత్వ్రి,
మహాయోగి సా
గ్నినుతుంగ్రైన భవత్పదాబ్జ యుగ మెయి
విశ్వేశ విశ్వంభరా"

అనేవిశ్వాసంతో సవవిధభక్తి మార్గాలను నిరూపణ చేసి జీవితాలను చిత్రించాడు. అనలోనకలలోకమునూ - నిజజీవితాలలో తనవూ నిర్మించుకోగల సమాహితత్వాన్నీ దాని ఫలితంగా కలిగే అనంతాతిశయాన్నీ ప్రవృద్ధమూర్తిలో దీపింపజేశాడు. చదువంటే అక్షరజ్ఞానంమాత్రమే కవనీ, చక్రవాన్నుని ఏకటించటమే చదువులలో మర్మమని వాటిప్పుడు నెరిగి తలలువేసిన మర్మేధవల్ల సత్యాన్ని తెలుసుకోవాలనుకోటం తెప్పకొయ్యతో ఎదో సముద్రాన్ని దాటాలనుకునే అవివేకమని వివరించాడు. హృదయ సంబంధమైన పరతత్త్వానుభూతిని బుద్ధిబలం కొలవలేదు. సమస్త జీవులకు తాలొక్కొక్కజ్ఞ కనపించే ఒకేసూర్యుని దర్శించిన వీక్షణ కళ్ళకు తనువిడవటానికి కలిమిలికి లంపించే సింహంలాగా ఉరుకుతున్న మూర్ఖ స్వభావియంగ, ఏకైక శరణ్యంగా సాక్షాత్కరించింది. అదిరవుద్రనమూర్తి ఆయనప్పటికీ ఆదేతనను రక్షించ లభ్రద మూర్తి అని గ్రహించుకోవటమే భక్తి విశేషం. ఆయన అంగాశయ్యపీద మానవుడుపడే వేదనను పాడుమైన కళ్ళకు నిజమైన చూపునిస్తుంది. అప్పుడే భక్తి శక్తి నిస్తుందని పోతరాజు గ్రహించి హృదయంలోంచి బాష్పధారగా పొంగివచ్చిన అనుభూతిపరమాత్మునిపాదాలలో "ఇదిమ పావన జాప్పు ప్రతిభగించు" విధానం సూచించాడు. మన్రపాచీన కవులలో పోతరాజు హృదయవాది. రసావేశంతో హృదయాలను ఉద్రేకాత లాగించగల కౌశలం ఆయన సొమ్ము. అందుకే సాహిత్యగంధం లేని పామరులు కూడా "లాపక్కింతయు లేదు" "నల్లనివాడు ఎల్మనయువంబుల వాడు" "ఎవ్వనిచే జనించు" ఎంటి పద్యాలను చదువుకుని జీవరలుపొందటం, ఉత్తేజం అందుకోటం జరుగుతోంది. పండితులు పోతరాజుకు ఎటువంటి స్థానం ఇచ్చినా సరే. గుండెలను ఉల్కపుపించే కవిత్వం కోసం సామాన్యులు పోతన్నను ఆశ్రయించటమూ ఆదరించటమూ మానుకోరు.

"అచ్చపుజంటి తేనియల ఇంబటిబంబ
మధారసాల, గో
త్వెచ్చని పాలమీగడల విచ్చిన కన్నె
గులాబి మొగ్గలన్
మచ్చరకించు" మధురమంజుల మోహన
కావ్యశైలి ఆయన అపారభక్తి పారవశ్యం లోంచి ఉప్పొంగి వచ్చింది.

భక్తి పారవశ్యంలో పోతరాజుతో తులతూగగ గల కవిరాజు త్యాగరాజు. సరస్వతీదేవికి రెండుకన్నులై భాసించే సంగీత సాహిత్యాలను చక్కగా సమన్వయించి రామభక్తి, సామ్రాజ్యాన్ని శాశ్వతంగా స్థాపించిన కళాతపస్వి త్యాగరాజు. నాలీహృత్కంటల రసవాసాదులలో శోభించే సప్తస్వర సుందరులను మనసారా భజించిన గానలోలుడు. సంగీతజ్ఞానము భక్తవినా సమర్థము కాగలేదని గ్రహించి జాతీకరణ వరణ భజనకే తన పాటలను మల్లెపూల మాలలుగా అమర్చిన దివ్యశిల్పి. అలతి అలతి పలుకులతోఅనల్పమైన భావాన్ని ప్రకటించగలశక్తి ఉత్తమకవిత్వానికి గీటురాయి. తెలుగుకవులలో అటువంటి శక్తిని ప్రదర్శించటంలో తిక్కనతో సరితూగగ గల కవిరాజు త్యాగరాజు. సంయమం ఉత్తమ కవిత్వలక్షణం కనుక ఎంతటి భావావేశమైనా అతిజాగ్రత్తగా ఏరుకున్న మాటలతో ముక్తసరిగా ప్రకటిస్తాడు త్యాగయ్య. చెప్పదలచుకున్న విషయం తికమకలేకుండా, కొంచెమైనా అస్పష్టతకాని, అన్యయ కాత్మ్యదోషం లేకుండా సూటిగా గుండెలకు తాకే విధంగా తేటతెల్లంగా ప్రకటించగల అసమాన శబ్దశిల్పి ఆయన.

త్యాగరాజ కవితా శిల్పానికి ప్రధాన లక్షణం ప్రసన్నత. కవియుక్తి మొల్ల నిర్దేశించినట్లు ఆయన రచన తేనెపోక నోరూరియిన యగురీతిలో సాగుతుంది. ఈ ప్రసాదగుణంవల్లనే ఆయన రచనలో చలువగల వెన్నెలల చెలువునకు పొరబడు తోడియినట్లుగా వుంటుంది. ఆయన ఎంచుకున్న శబ్దాలు మెన్నలగా కరిగిపోతూ రామునికంటే మహాత్ముడూ కడపటి విశ్వాసం ప్రతి అక్షరంలోను ప్రస్ఫుటమవుతుంది. తన భక్తిరస పూరిత కావ్యం చదివిన సహృదయుల మనస్సులు "శరదిందు చంద్రికాంకురముల కిందు కాంతమణి కోటి స్రవించినట్లు" ద్రవించి పులకించాలనే ఆశతో రచన సాగింది. రేగు పళ్ళకోసం ముత్యాలను వెలపోసిన మూర్ఖుణ్ణి తుచ్ఛ భోగాలకోసం కావ్యం దురాత్ముల కిచ్చి మోసపోనింక నేను. వాచ్య ముఖరంలో నిలిచి నలించి వారమునకు పూత వృత్తిని చేకూర్చు అని ఆనంద ధాముడైన ఆత్మాభిరాముని వేడుకుంటూ గోపరాజు రచించిన శతకం భక్తి కవిత్వానికి విజయ పతాకం.

రామభక్తి పారమ్యమనే అక్షర సుందర రసబంధుర సీమలో అజరామరులైన వెలగొందే ఈ ముగ్గురు రాజులు అసలైన రాజులు. తుచ్ఛ తివిసే ఆయుధాల మీద ఆధారపడే రాజులుకొందరుంటారు. చిమ్మటలు కొట్టవేసే వస్త్రాల వైభవం కోసం వెచ్చించే రాజులు కొందరుంటారు. కాని ఆంగ్ల విమర్శకుడు జాన్ రస్కిన్ అన్నట్లు సకల మానవ మానసములలో రస రాజ్యాన్ని నెలకొల్పి కలకాలం పరిపాలించుగలిగిన రచయితలే నిజమైన రాజులు. అధికార దర్పంతో విర్రవీగిన రాజులందరూ పగిలి పోయిన గాజుముక్కలై పోయినా అక్షర సామ్రాజ్యంస్థాపించి పరిపాలించే పోతరాజు, త్యాగరాజు, గోపరాజు శాశ్వత కీర్తిక చిహ్నాలు కలతో ఆంధ్రుల హృదయాకాశాలలో శాశ్వతంగా ప్రకాశించగల కవిరాజులు.

డాక్టర్ అమరేంద్ర

వెన్నెలలాగా మనసులను మురిపిస్తాయి. పంటచలరాతి అల్లునికి తన కూతిని అంకితం చేసిన పోతనగారిలాగే త్యాగరాజ భక్తుడుకాలనూ అప్రమాణాలనూ ఎంచిచేస్తే ప్రాయంగా వాడుకుంటాడు. "దరిని తెలుసుకొంటి; సుందరిని తెలుసుకొంటి, త్రిపురసుందరిని తెలుసుకొంటి."

"వందనం రఘునందనందనం, సీతా
బంధనం, భక్తచందనం"

అల్లా ఎన్నో పదాలలో అర్థార్థాలు అర్థపారమ్యార్థ స్వరూపంలో శివపార్వతుల్లాగా విడదీయరాని సమన్వయం సంపాదించుకుంటాయి. ప్రయోగించే అలంకారాలు ఎంతో అప్రయత్నంగా అలవోకగా ఎదాజుముంగరంగ భాసిస్తూ రచనా సౌందర్యాన్ని ఇనుమడింపజేస్తాయి. ఎందరిసలోనో మహాభుభావత్వాన్ని గురించి అందరికీ వందనం చేసిన విజయసమనుబట్టి త్యాగరాజ ఎంతటి మహనీయుడో గ్రహించుకోవచ్చు. భక్తులందరలాగే భవతికన్నా భవలను నిరసించి నిరాడంబరమైన అధ్యాత్మిక ప్రాభవాన్ని వరించాడు. నిధికంటె రాముని సన్నిధియే సుఖమని, ఆదేతరగని బంగరుగని అని, అర్థులకు మెప్పుతి అని తెలుసుకున్నాడు. ఆయన ఆరధించే రాముడు క్షేమం దశరథరాముడేకాదు. ఐం 'సమస్తవాయు మంత్రంలోని మకారమునకు ఒక సమా వారాయణలోని రాతోకలిపి పరాంధించిన దివ్యన మధారి ఆయన రాముడు. శ్రీమలో బ్రహ్మలో శివకేశవులలో ఆలరారే పరతత్త్వమే త్యాగరాజగారి ఆత్మారాముడు, భగవదిరాముడు. భక్తుని హృదయంపాందే అన్నిభావా వేశాలనూ అనుభవించి సంయోగ వియోగాల వెలుగు చీకట్లనూ, ఆశానిరాశలనూ, చిరుచప్పుడూ కన్నీళ్లనూ ఎంతోసహజంగ సుకుమారంగ చిత్రించటంలో త్యాగరాజు సిద్ధహస్తుడు. "కనుగొంటిని శ్రీరాముని" అని తన ఆరధ్యదైవం కష్టాలు సాక్షాత్కరించిన పారవశ్యం ఒకపారి, "ఎందుకుదయరాదూ" అనేదీనాలాపం ఎంతోకపారి, "మరుగేలరా?" అంటూ తెరితొలగించమని నా ఎదుట నిలిచి విలుకుటకు ఇంతపురాకా అనే విన్నపం ఇంకోపారి. హృదయవీణ పలికించే మూర్ఛనలన్నీ కృతులుగా ఏర్పడటంలో త్యాగరాజ అక్షరపరమ్యమైన సత్ప్రసాదగుణ ప్రధానమైన రచనావళిలో అమృతత్వం సంపాదించుకున్నాయి.

రామభక్తి సామ్రాజ్యాన్ని పాలించే మరొక కవిరాజు కంచెర్ల గోపరాజు. రామదాసుగా ప్రఖ్యాతుడై త్యాగరాజుతో రామదాసు దాసుడు అనిపించుకో గలిగిన భక్తాగ్రేసరుడు. ఆయన రచించిన కీర్తనలు ఆంధ్ర హృదయులలో కలకాలం ప్రతిధ్వనిస్తాయి. గుండెల లోతులను చీల్చుకుంటూ వచ్చే భావావేశం వేడిగా వాడిగా మాటల్లో పలుకుతుంది. "నను బ్రోవమని చెప్పవే" అని సీతాదేవికి చేముకున్న విన్నపం, లోకాంతరంగునితో శ్రీకాంత ఏకాంతంతో తనను గూర్చి చెప్పాలనే వినతి, గుండెలను కదిలిస్తుంది. "పక్కల నిలబడి" చుక్కల రాయనితో చెక్కిలి నొక్కుతూ మక్కువతో తనను గురించి చెప్పాలనేత్యాగరాజ రచనలో — ఈయన ఆర్తి ప్రతిబింబించింది. "నా తరమా భవ సాగర మీదను నమిన బెక్షణ రామా" అనే దైన్యం, నువ్వే నా తోడునీడ, నా నీడగడ, నీతోటిదే నామనుగడ అనే విశ్వాసం, ఏడనున్నాడో నాపాలిటి దైవం అనే గనేషణ, పోర్నాని నీనామమెంత రుచిరా అనేవిశ్వాసం గోపరాజ కీర్తనల్లో హృదయాలను రుల్లుమనిపిస్తాయి.

ఈయన కీర్తనలే కాకుండా వికసితాల చంపకవృత్త మాధురీ పూరిత వాక్రిమనూనములలో శ్రీరాముని పూజించిన దాశరథీ శతకం భక్తిరస పరుణాలయం. పరతత్త్వ భూమిలో త్రవ్వి వెకరించిన రామనామ మనే నిధానం తనకు లభించినందుకు గోపరాజు ఎంతో మురిసిపోయి "హాలికుసకున్ హాలాగ్రమున వర్షము పేకురుభంగి, దప్పిచే నలమట చెందువానికి మరాపగలోపలమల్పినట్లు" ఉంటలాడాడు. తన రచనాశక్తి చాలా పరిమితమైనదే కాని, అపరిమేయమైన పరతత్త్వాన్ని ప్రస్తుతించటం వల్ల పరిపూతమైనదని తలపోస్తాడు.

"తరణి కుతేత వానుడుల తప్పులు
గల్గిన నీదు నామ మ
ద్వీరచితమైన కావ్యము పవిత్రము
కాదె?"

అనుకుంటూ రాముని దివ్యనామం స్మరించుతూ శబరినీ, గుహునీ కాపాడిన కరుణామృతమే నాపైన చిందించు. నీదానాము దాసుడను అని వినతి చేస్తాడు. ఇష్టదైవ సాక్షాత్కారం కలిగిన శుభ ముహూర్తాన "కంట నదీతటంబు ... కంటిని నిన్ను ..... వో జగత్కంటక దైత్య నిర్దళన" అని ఉప్పొంగిపోతాడు. మానవులను పట్టి పీడించేది దండపాణి భయము. దానిని మరపించి జేయదగినది కోదండపాణి భజనమని మనసార నమ్మిన భక్త కవి గోపరాజు. ప్రతి పద్యంలోను ఆర్తిని ధ్వనించే సంకీర్తన వినిపిస్తుంది. తుంబురు దురాత్ముడూ పరమ కారుణి కోత ముడి నవ

పల్లెలో సంక్రాంతి

'రజనీ ప్రియ'

నీరసమౌ జీవితాల
తరలించెను సూర్యకాంతి
చారుతర స్మేరముల
అరుదెంచెను సంక్రాంతి

గొప్పల కన్నుల తళ తళ
ఎద్దుల ముప్పల గల గల
ఇంటింటను ధాన్యలక్ష్మి
అడుగుల అందెల కల కల

కన్నెల కన్నుల సిగ్గులు
మొగ్గలు తొడిగిన వేళల
పన్నెల చిన్నెల పలవులు
విరిసె ముద్దబంతిపూల

నీరస జగతి మానవ
నిద్రాలస పథను వెంట
అరుణోదయ రాగముతో
మొరసెను హరిదాసు పాట

మసుపు కుంకుమల, పూవుల
పచ్చగ ప్రతి తలవాకిట
నిలచె పెద్ద పేరటాండ్ర
ఎలె కొలనై గొబ్బెమ్మలు

తరుణుల గుండెల మెండుగ
రేగెడి వెచ్చని కోర్కులు
ధరణీతలి భోగినుంట
లై పూచెను హాయిపూలు

గుండె కొక్క కుక్కుటమ్ము
కొక్కొరొకో అనుచు కూసె
బండిగిత్త పెరటిలోన
పంటపనుము రంకెవేసె

తాంబూలం

(రీవ పేజీతరువాయి)

తాంబూలం వాడినరీతినిబట్టి మన సత్త్వంచెప్పి వచ్చునంటారు. తాంబూలసేవనంలోఆరోగ్యం,సౌందర్యంపోలుఉన్నాయి.

అతిప్రసిద్ధం. అతిసర్వత్ర ఎర్రతేత్. ఒక తాంబూలం ఏంకర్మ. ఎర్రాకిచ్చి నిత్యం నేముకుంటే వాలక అందువడి వంటకాలరుచి తెలియదు. వాళ్ళకన్నీరుమునులవోలెగోపుంటాయి. తాంబూలం పరస్పరం ఇచ్చిపుచ్చుకోటం పెళ్ళిళ్ళలో ఉభయపక్షాల అంగీకృతికి సూచన. తాంబూలం మంగళ సూచకం. కులకాంతలు పరపురుషులకు తాంబూలం ఇవ్వడం మనవ సంప్రదాయం ప్రకారం నిషిద్ధం.

తాంబూలం విషయంలో ఎంగిలి అన్నులేదని నున "పరాశరస్మృతి" చెప్తున్నది. "తాంబూలేక్షు ఫలే పైవ ఎళుక్త స్నేహపానేతథైవ మతుపర్కే సోమేచ నచ్చిష్టంధర్మతోవిదుః"

తాంబూలం, చెరకూ, పళ్ళు, పెరుగు ఇత్యాదులయందు సోమునుసంతువలె ఉచ్చిష్ట దోషములేదు.

ఇక ఆడవాళ్ళు చేసుకునే వోములో దంపత్తి తాంబూలం, పండుతాంబూలం ప్రసిద్ధాలు. మామిడాకులు దొరకనిచోట తమలపాకు తోరణాలు కట్టడం పరిపాటి. ఈ విధంగా తాంబూలానికి భారతీయజీవనానికి ఎంతో బాంధవ్యం ఉంది.

మన ఆంధ్ర సాహిత్యానికి తాంబూలానికి ఉన్నసాన్నిహిత్యం అత్యధికం. వప్పుయ్యలట్ల మొదలు నేటి నారాయణరెడ్డి దాకా తాంబూలం గురించి ఆంతోయింత వ్రాశారు.

ఇన్నిని తాల మన సంస్కృతిలో ప్రసిద్ధమయిన తాంబూల సేవనం—చిలువు కోవడం అతిసవరం అనడం అతిశయోక్తి కాలేదు.

శ్రేయోభిలాషులకు, కాతాదార్లకు మా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.

B & C

పొగాకు బ్యారను పొయ్యిలు వారి విభాగములు

అసమాన నైపుణ్యము గలవి



పనితనమునకు, మన్నికకు, ప్రసిద్ధినొందిన మా పొగాకు బ్యారన్ పొయిలు వాడి ఎక్కువ ప్రతిఫలము పొందండి.

కాలేజీలకు, పాఠశాలలకు



పాఠశాలలకు అవసరమగు రివర్బుబులు బెంచీలు 12'' × 1'' × 6'—0'' సైజు ఏకాండపు పేకు చెక్కలతో చేయబడినవి. మావద్ద తయారుగా యున్నవి.

సిమెంటు పైపులు

ఆర్. సి. సిమెంటు పైపులు 4" నుండి 48"? డయామీటరు వరకు 6' × 8' పొడవు గలవి గలవు.

సిమెంటు డిజైనులు, పోస్టులు, డనుబిస్సు (చెత్త కుండీలు) నీళ్ళ కుండీలు, మరియు అన్నిరకముల సిమెంటు (పోత) పరికరములు సరసమైన ధరలకు లభ్యమగును.

తయారు చేయువారు:

శ్రీ కృష్ణాశ్రమము హరిజన పారిశ్రామిక పాఠశాల, గుంటూరు-4 ఏ.పి.

ఫోను: 20881

మా కాతాదార్లు, శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ రామచంద్ర జనరల్ ఫైనాన్స్ కార్పొరేషన్,

మేనేజింగు పార్టనరు:
బుర్రా వెంకటేశ్వరరావు

శ్రీ రామదాసు ఫైనాన్స్ కార్పొరేషన్,

మేనేజింగు పార్టనర్:
తుమ్మల శ్రీరామమూర్తి
"శేషవిల్లా", సుభాష్ రోడ్డు కాకినాడ-1.
ఫోను నెం. 500

మా యితర సంస్థలు:

కృష్ణవేణి బివరేజస్, కాకినాడ.
"కోకాకోలా" డిస్ట్రిబ్యూటర్సు
మేనేజింగు పార్టనరు
జ్యోతుల శ్రీకృష్ణ అచ్యుతరామయ్య

గౌతమీ బివరేజస్, రాజమండ్రి.
"కోకాకోలా" డిస్ట్రిబ్యూటర్సు.
మేనేజింగు పార్టనరు
కోప్పన వెంకట్రాజు.

ఫెయిర్ డీల్ ట్రేడర్సు
కాకినాడ.
మోటారు స్పేర్ పార్టులు డీలర్సు
మేనేజింగు పార్టనరు
బుర్రా వెంకట విశ్వేశ్వరరావు.

ఫైటో కెమికల్సు, కెమిస్టు
మేనేజింగ్ పార్టనరు
బుర్రా వెంకట హరనాథు.
ఇండస్ట్రియల్ ఎస్టేటు,
భవనేశ్వరం
తూ. గో. జిల్లా.

ఆర్యన్ కళ్యాణి
స్త్రీల అనారోగ్య స్థితులలో ఆరోగ్యసౌభాగ్యములకు ఆధారపడినది
ఆర్యన్ డ్రగ్ కంపెనీ, కిజిపట్టు
అన్ని ముఖ్యమైన షాపులలో దొరుకును.

ఆంగ్లేయబోధిని

ఉపయోగకరము, అక్షరాభ్యాసము రాసిపాలు జూడా మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును. బాలబాలికలకు చాలా సహాయపడును మా ఆంగ్లేయబోధినిలో ఇంగ్లీషుకు ఉచ్చారణ, పలుకుగీత తెలుగులో వ్రాయబడియున్నది. దీనిలో ఇంగ్లీషుకు తెలుగులో గ్రామరు, వ్యాసములు, ఉత్తరములు వ్రాయుట, సామెతలు, కథలు ముఖ్యగ నిఘంటువులు చక్కగా సులభశైలిలో యున్నవి. సుమారు 600 పేజీలు గల పుస్తకం వెల: రు 6.00 పోస్టేజి అదనం.

బాల సరస్వతి బుక్ డిపో.
మద్రాసు—1.

క్రొత్త
పామాలివ్
షేవ్ బ్రష్
మీ క్షౌరమునకు
ఎక్కువ
సుఖమును
చేకూరుస్తుంది



ఇదుగో పొగమైన కొత్త బ్రష్ చక్కని సుగంధతో అద్దుతూ ఇంగా పరిశుభ్రంగా! ప్రత్యేకంగా తయారుచేయబడిన ఈ కొత్త పిడి గుండ్రనైన సరిగ్గా ఎక్కువ సుఖమును కలిగించగలదు. ఆకర్షణగా పరిచయమైన విధంగా అమర్చబడినది. మంచిగా వెల్లకొనుటకు అనువుగా ఏర్పరచబడినది. నేటి నుండి మీ షేవింగు విధానం, నేటి పామాలివ్ షేవ్ బ్రష్‌ను కొనుకోండి!